SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 73, number 29 (Mar 14, 1980)
TOC Supplied by: University of Texas Libraries


ఆంధ్ర సచిత్ర వారపత్రిక
14-3-80
75 పైసలు

# ఉత్తరాలు

**ముఖచిత్రం**

మా అభిమాన నటి "శ్రీదేవి" ముఖచిత్రముగా వేసినందుకు మాకు కలిగిన ఆనందమును ఈ చిన్ని గేయ రూపములో వ్యక్తపరుస్తున్నాము.

"శ్రీదేవి! ఏమని వర్ణించెను నీ అందము
నీ మీన లోచనముల కాంతి,
నీ చిరునవ్వుల వెన్నెలలు,
కురిపించినవి మా హృదయములలో
ప్రేమామృతపు జల్లులు"

డి. మహబూబ్ బాషా, ఎస్. అబ్దుల్ అలీమ్, శ్యామ్, విజయ్, మధు, హరిప్రియ [ఆదోని]

* * *

శ్రీదేవి ముఖచిత్రం 22—2—80 తేది, పత్రిక ముఖాన వెలుగుల వెన్నెల, పూయించింది. సీరియల్స్ మంచి రసవత్తరంగా సాగుతున్నాయి. పాఠకుల మనసెరిగిన మీ [మా] పత్రికకు, మా హృదయపూర్వక ధన్యవాదాలు.

బి. మల్లేష్‌బాబు [విశాఖ]

* * *

మా అభిమాన నటి శ్రీదేవి ముద్దుల మోముతో ముచ్చటగా మురిపించేలా విడుదలయి [22—2—80] సంచిక చాల అందంగా, ఆకర్షణీయంగా, ఆనందముగా, ఆదర్శముగా ఉంది. "తెగిపోయిన గాలిపటాలు" చాల ఇంటరెస్టింగ్‌గా ఉంది. "రుచి" కథ ఫర్వాలేదు. "స్వయంవరం" సీరియల్ ఆసక్తిదాయకంగా సాగుతుంది. సినిమా విశేషాలు చాల బాగున్నాయి. మంచి మంచి ముఖచిత్రాలను వేసి, మమ్మానందింప జేస్తున్నందులకు మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాము.

అశోక్, కుమార్, అంజాద్ [విజయవాడ]

**కథలు**

'రుచి' కథానిక ఫైన్‌గా ఉంది. "తెగిపోయిన గాలిపటాలు" పెద్ద కథ బాగుంది.

కుమారి పాటిబళ్ల వరలక్ష్మి [కృష్ణాపురం]

**సీరియల్**

అందాల రాశి మా అభిమాన నటి శ్రీదేవి ముఖచిత్రంతో వెలువడిన 22—2—80 ఆంధ్రపత్రిక చాల ఆకర్షణీయంగా ఉంది.

సీరియల్ దిగిరాని స్వర్గాలు చాలా ఇంటరెస్టుగా వుంది. స్వయంవరం వరవాలేదు. విడి కథలు, తెగిపోయిన గాలిపటాలు చాలా బాగుంది. ఈ వారం ధర్మపథం మాకు బాగా నచ్చింది.

పినపాల నరసింహారావు సరస్వతి [పొన్నూరు]

* * *

'శ్రీదేవి' అందమైన ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రపత్రిక నా కెంతో సంతోషాన్నిచ్చింది. స్వయంవరం చివుకుల పురుషోత్తం గారి సీరియల్ చదువుతుంటే మధురానుభూతి కలుగుతోంది. ఈ వారం కార్టూన్స్ మరీ మరీ నచ్చాయి. ప్రూమెన్ కార్టూన్స్ ఇంకా బాగున్నాయి. జి. వి. జి. సినిమా విశేషాలు కొత్త పోకడలో సాగుతున్నాయి.

వస్రా మహేష్ చౌదరి [గుడివాడ]


# విజయ B.Ed. కాలేజి

గూడూరు :: నెల్లూరు జిల్లా

(అన్నామలై యూనివర్శిటీ B. Ed. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్)

## 1980-81 నకు అడ్మిషన్లు ప్రారంభమయినవి

ఇది మా కాలేజి నుండి పోవు రెండవ బ్యాచ్. ★ అర్హత: B.A., B Com., or B.Sc.

వయస్సు : పరిమితి లేదు. ★ కోర్సు : ఒక సంవత్సరము

* హోస్టలు / ఓరలు కోచింగ్‌లు కలవు *

పై కోర్సులలో చేరినవారికి ఈ క్రింది సౌకర్యములు కలుగజేయబడును.

**A) Examination Centre : NELLORE.**
**B) Teaching Practice : TELUGU MEDIUM.**
**C) Teachers** గా పనిచేయువారికి ప్రత్యేక సదుపాయములు గలవు.

వివరములకు, Application మరియు Prospectus కొరకు Rs. 2-50 M. O. చెయ్యండి.

PRINCIPAL,
**G. Harikrishna Prasad,** M. Com.



**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]

శుక్రవారం : 14-3-'80
సిద్ధార్థినామ సం. ఫాల్గుణ బ. ద్వాదశి
సంపుటము 73 : సంచిక 25

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
'రాజాధిరాజ'లో సుమలత


**కథలు :**

మనసు కాటేసింది ... 6
ఏం మనుషులు? ... 34
జీవన్నాటకం ... 40

**సీరియల్ కథలు :**

దిగిరాని స్వర్గాలు ... 10
స్వయంవరం ... 16

**వ్యాసాలు, శీర్షికలు :**

ఉత్తరాలు —4, ఫాలాక్షుని డైరీ—9, హైదరాబాద్ నోట్‌బుక్—14, బొమ్మల మహాభారతం—15, విశాఖ ఉక్కు కర్మాగారం తీరు—22, ప్రశ్నావళి — 24, సినిమా — 25, వారఫలం — 45, లోకంపోకడ, సామాన్యుని పణుగుడు—48, ధర్మపథం—50.


**పైవారమే ఉగాది సంచిక!**